# ప్రాణాలు కాపాడే నర్సుకే రక్షణ లేదా?

**శిరీష మృతిపై సమగ్ర దర్యాప్తు చేయాలి**

**మహిళల భద్రతపై ప్రభుత్వం, ఆస్పత్రి యాజమాన్యాలు బాధ్యత వహించాలి**

**సమతా సైనిక దళ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డా. మార్షల్ దుర్గం నగేష్**

**అగ్ని ధార న్యూస్ ,(హైదరాబాద్) :**

ప్రాణాలు కాపాడే నర్సుకే పని ప్రదేశంలో రక్షణ లేకపోవడం బాధాకరమని సమతా సైనిక దళ్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డా. మార్షల్ దుర్గం నగేష్ అన్నారు. తుక్కుగూడలోని ప్రైమ్ కేర్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిలో నర్సుగా పనిచేస్తున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన శిరీష మృతి ఘటనపై ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.

శిరీష మృతి అనుమానాస్పద పరిస్థితుల్లో చోటుచేసుకున్న నేపథ్యంలో ఘటనపై పూర్తిస్థాయిలో దర్యాప్తు జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని కోరారు. దర్యాప్తులో లభించే ఆధారాల ఆధారంగా బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేసును ఏ విధంగానూ నీరుగార్చకుండా పారదర్శకంగా దర్యాప్తు చేయాలని సూచించారు.




**మహిళల భద్రతకు భరోసా ఏది?**

"ఒక నర్సు అందరి ప్రాణాలను కాపాడేందుకు సేవ చేస్తుంది.. కానీ ఆమెకు రక్షణ ఎవరు కల్పిస్తారు?" అని డా. నగేష్ ప్రశ్నించారు. రాజధానిలోనే పనిచేసే మహిళలకు భద్రత లేకపోతే ఇక ఎక్కడ భద్రత ఉంటుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఆస్పత్రుల్లో రాత్రి వేళ విధులు నిర్వహించే నర్సులు, మహిళా సిబ్బందికి సురక్షిత వాతావరణం కల్పించాల్సిన బాధ్యత యాజమాన్యాలతో పాటు ప్రభుత్వంపైనా ఉందన్నారు.

**మరో శిరీష బలికాకూడదు**

మహిళలపై హింసకు పాల్పడే వారిపై కఠినంగా వ్యవహరించాలని, నేరం రుజువైతే చట్టప్రకారం శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని కోరారు. పని ప్రదేశాల్లో మహిళల భద్రత కోసం ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. శిరీష కుటుంబానికి న్యాయం జరిగే వరకు సమతా సైనిక దళ్ అండగా ఉంటుందని డా. మార్షల్ దుర్గం నగేష్ తెలిపారు. "ఒక అమ్మాయి భవిష్యత్తు ఇలా అర్ధంతరంగా ముగియకూడదు. మరో శిరీష బలికాకుండా వ్యవస్థ మేల్కొనాలి" అని అన్నారు.

# కాంగ్రెస్ పాలన వైఫల్యానికి బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కదనభేరి

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడ్డ ప్రజా పాలన ప్రభుత్వ వెయ్యి రోజుల పాలన వైఫల్యానికి నిరసనగా బిఆర్ఎస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పిలుపు మేరకు సెప్టెంబర్ 2 నుండి 10 వరకు కాంగ్రెస్ మోసాలపై కదనభేరి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్ గుప్తా, ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, కల్వకుర్తి మున్సిపల్ మాజీ చైర్మన్ ఎడమ సత్యం, ఆమనగల్ సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా అన్నారు. కాంగ్రెస్ పాలన వైఫల్యానికి బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆమనగల్లులో ఈనెల రెండు నుంచి కదనభేరి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మంగళవారం ఆమనగల్ పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ ఆమనగల్లు, తలకొండపల్లి, మాడుగుల, కడ్తాల్ మండలాల అధ్యక్షులు గ్రామ కమిటీ అధ్యక్షులు పార్టీ నాయకులు కార్యకర్తలతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వెయ్యి రోజుల కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ప్రజాపాలనలో 420 హామీలు, ఆరు గ్యారెంటీల వైఫల్యాలు 13 డిక్లరేషన్ మోసాలు వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలనలో ప్రజల కష్టాలు తీర్చడంలో విఫలం చెందారని వారు ఆరోపించారు. దీనికి నిరసనగా ఆమనగల్లు పట్టణంలో పెద్ద ఎత్తున రైతులతో బహిరంగ ర్యాలీ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్ మున్సిపాలిటీ కౌన్సిలర్లు పాపిశెట్టి రాము, ఎంగలి భాగ్యలక్ష్మి రఘు, అనూష శ్రీశైలం, దుడ్డు ఆంజనేయులు, ఎనుముల రమేష్, నాగిళ్ల జంగయ్య, యశోదమ్మ, కవిత, మంచుకొండ పద్మ, ఆచాలీ, కిషోర్, ఖలీల్, వస్పుల సాయిలు, ఆమనగల్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అర్జున్ రావు, లాలయ్య గౌడ్, మాజీ ఎంపీటీసీ కుమార్, శేఖర్ యాదవ్, శేఖర్, సైదులు గౌడ్, ప్రవీణ్, పరమేష్, కోట శ్రీను, పూసలి భాస్కర్, శ్రీధర్, ప్రసాద్, జహంగీర్, రంజీత్, తోట కృష్ణయ్య, జ్యోతయ్య, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రతిపక్ష నాయకుడిగా గజ్వేల్ ఎమ్మెల్యే కెసిఆర్ రాజీనామా చేయాలి

**1000 రోజుల పరిపాలనలో ప్రధాన ప్రతిపక్ష నాయకుడిగా కెసిఆర్ జీతం తీసుకుని గజ్వేల్ ని పట్టించుకోని ఎమ్మెల్యే పదవికి తక్షణమే రాజీనామా చేయాలి**

**అగ్నిధార న్యూస్ సిద్దిపేట జిల్లా**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిసిసి పిలుపుమేరకు

గజ్వేల్ పట్టణ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు తుంకుంట అంక్ష రెడ్డి, గజ్వేల్ మాజీ శాసనసభ్యులు తుంకుంట నర్సారెడ్డి ఆదేశాల మేరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ డిసిసి ఉపాధ్యక్షులు మొనగారి రాజు మాజీ కౌన్సిలర్ సమీర్ నక్క రేగొండ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 1000 రోజులలో అభివృద్ధి బాటలో పేదల పక్షాన నిలబడి సంక్షేమ పథకాలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెయ్యి రోజులు చేసినటువంటివి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు రైతులకు రెండు లక్షల రుణమాఫీ రైతు భరోసాను కొనసాగిస్తూ మహిళ లకు ఉచిత బస్సు ప్రయాణం, పేద కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులు, పేద కుటుంబాలకు సన్న బియ్యం,అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు ఐదు లక్షల రూపాయల సహాయం అందిస్తుంది.ప్రతి పేద కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, మహిళలకు వడ్డీలేని రుణాలు ఇస్తుంది ప్రజా ప్రభుత్వం, ఉచిత వైద్యం ఐదు లక్షల నుండి 10 లక్షలు పెంచిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం, ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సహకరించి పార్లమెంట్ కి పంపిన ఘనత రేవంత్ రెడ్డి దని . బీసీ రిజర్వేషన్ల కొరకే బిసి కులగన చేసిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం, ఇలా ఎన్నో సంక్షేమ పథకాలకు పేద కుటుంబాలకు అందిస్తున్నటువంటి ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కానీ ఈ 1000 రోజులలో తెలంగాణ రాష్ట్రాన్ని గాని గజ్వేల్ నియోజకవర్గ ఎమ్మెల్యే గా కేసీఆర్ ఏ ఒక్క రోజు కూడా గజ్వేల్ నియోజకవర్గాన్ని పట్టించుకో పోగా ఏ ఒక్కరోజు కూడా ప్రజల మధ్య లేరు ప్రజల కష్టసుఖాలు తెలుసుకుంటలేడు కానీ ఈ వెయ్యి రోజుల్లో ఆయన జీతభత్యాలు సెక్యూరిటీ ప్రభుత్వ వసతులతో 2 కోట్ల 24 లక్షల 40 వేల రూపాయలు తీసుకున్నాడని గతంలో ఆయన ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు సర్పంచులు ప్రతిరోజు ప్రజల్లో ఉండి పంచాయతీరాజ్ చట్టప్రకారంగా అభివృద్ధి చేస్తే వారికి బిల్లులు ఇవ్వక సర్పంచుల ఆత్మహత్యల కారణమైన కెసిఆర్ అలాగే ప్రాజెక్టుల పేరుతో వేల లక్షల కోట్ల రూపాయలు అవినీతికి పాల్పడి తెలంగాణను విధ్వంసం లో నెటి, వేల కోట్ల అప్పులు చేస్తే వాటికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అప్పులు తీర్చుకుంటా మిత్తిలు కట్టుతూ ప్రజా సంక్షేమ పాలనను వెయ్యి రోజుల నుండి కొనసాగిస్తుండని మా రేవంత్ రెడ్డి గతంలో దళిత సామాజిక వర్గానికి చెందిన తాటికొండ రాజయ్య గారి లాంటి మరి కొందరి పని బాగా లేదని సస్పెన్షన్ చేసినటువంటి నీవు నీ పని ఇప్పుడు బాలేదు నీ అంతలా నీవు రాజీనామా చేసి ప్రభుత్వ సొమ్ము 22,24,40,000 ను ప్రభుత్వానికి తిరిగి ఇచ్చేయాలి. ఈరోజు నిన్ను సస్పెన్షన్ చేసే చట్టంలో లేదు గనక నీ ఆత్మ పరిశీలన చేసుకుని నీ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ గజ్వేల్ నియోజకవర్గం ప్రజలను పట్టించుకుంటలేడని దానికి నిరసనగా గజ్వేల్ కేంద్రంలో పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో నక్క రాములు నంగునూరి సత్యనారాయణ, జంగం రమేష్ గౌడ్, ఉడెం శ్రీనివాస్ రెడ్డి, గాడేపల్లి శ్రీనివాస్, షరీఫ్, గుండు లక్ష్మణ్, జకీర్, జహీర్, జహంగీర్, సాయిలు, కొండల్ రెడ్డి, ఖాదర్, గాజుల శ్రీనివాస్, మున్నా, ప్రభాకర్, అరుణ్, రాములు, జిల్లా మల్లేశం తదితరులు పాల్గొన్నారు.



## బీజేపీ కార్యాలయంపై దాడిని నిరసిస్తూ రాస్తారోకో



**అగ్ని ధార న్యూస్ ,(పెద్దపల్లి) :**

బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై కాంగ్రెస్ కార్యకర్తలు దాడికి పాల్పడటాన్ని నిరసిస్తూ బీజేవైఎం ఆధ్వర్యంలో మంగళవారం పెద్దపల్లిలో ఆందోళన చేపట్టారు. బీజేవైఎం నాయకుడు ఎర్రోళ్ల శ్రీకాంత్ ఆధ్వర్యంలో బస్టాండ్ చౌరస్తాలో కాంగ్రెస్ జెండాలను దహనం చేసి రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. బీజేపీ కార్యాలయంపై దాడి ప్రజాస్వామ్యంపై దాడేనని ఆరోపించారు. దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరారు. కార్యక్రమంలో పట్టణ బీజేపీ అధ్యక్షుడు పెంజర్ల రాకేష్, వేల్పుల రమేష్, కూసనపల్లి మధుకరన్ భగవత్, రేండ్ల వేణు, గుడ్ల సతీష్, మామిడి ఉమేష్, సురేందర్, పోగుల రాజు, సిలివేరి మహేష్, కుక్క అంజి, ముక్కెర కుమార్, వెలిచల నితిన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు యూనిఫాంల పంపిణీ



**అగ్నిధార న్యూస్ కమాన్‌పూర్**

మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు యూనిఫాంలను పంపిణీ చేశారు. గ్రామ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్, ఎంఈఓ ఇల్లందుల విజయ్‌కుమార్, ఏపీఎం పద్మ ఆధ్వర్యంలో విద్యార్థులకు యూనిఫాంలు అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన సౌకర్యాల కల్పనకు తన వంతు సహకారం అందిస్తామని తెలిపారు.కార్యక్రమంలో ఉపసర్పంచ్ మహమ్మద్ రఫీక్ సోహెల్, వార్డు సభ్యుడు పచ్చునూరి రాజ్‌కుమార్, సిసి బిక్షపతి, ఆదివరాహ టైలరింగ్ సెంటర్ మహిళలు, నాయకులు మల్లారపు అరుణ్‌కుమార్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందిస్తాం ఎమ్మెల్యే కసిరెడ్డి



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

కల్వకుర్తి, అభివృద్ధితో పాటు అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. నియోజకవర్గంలో పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ముందుగా ఎల్లికల్ బ్రిడ్జిని ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ ప్రజల రాకపోకలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంతో పాటు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. నియోజకవర్గంలోని ప్రతి ప్రాంతం అభివృద్ధి పథంలో ముందుకు సాగేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. అనంతరం కల్వకుర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బస్‌స్టాండ్ పరిసర ప్రాంతాలకు చెందిన స్ట్రీట్ వెండర్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ పంపిణీ చేశారు. తదుపరి స్మార్ట్ రేషన్ కార్డులు, సీఎం సహాయనిధి చెక్కులు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ, ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని అన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు ప్రభుత్వ పథకాలు అండగా నిలుస్తున్నాయని, అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు చేరేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజల అవసరాలను గుర్తించి అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతం చేస్తామని తెలిపారు. సాయంత్రం కల్వకుర్తి పట్టణంలో ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లను ఎమ్మెల్యే ప్రారంభించారు. పట్టణంలో మెరుగైన వెలుగులు, ప్రజలకు భద్రత కల్పించడంతో పాటు రాత్రి వేళల్లో రాకపోకలకు సౌకర్యం కల్పించడమే హైమాస్ట్ లైట్ల ఏర్పాటు ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమాంతరంగా ముందుకు తీసుకెళ్లడమే తమ లక్ష్యమని, ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమాల్లో, పిసిసి అధికార ప్రతినిధి బాలాజీ సింగ్, మున్సిపల్ చైర్మన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్, వైస్ చైర్మన్ షానవాజ్ ఖాన్, మున్సిపల్ కమిషనర్ , మహమ్మద్ షేక్ , తాహాసిల్దార్ ఇబ్రహీం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బెక్కెర బాల్రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ , కౌన్సిలర్లు, లలిత శ్రీకాంత్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కాంగ్రెస్ కుటుంబ సభ్యులు, కార్యకర్తలు, అధికారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## అదుపుతప్పిన ద్విచక్ర వాహనం.. డివైడర్‌ను ఢీకొని వ్యక్తికి గాయాలు

**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్:**



అటవీశాఖ కార్యాలయం సమీపంలో ద్విచక్ర వాహనం అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొన్న ఘటనలో ఓ వ్యక్తి గాయపడ్డాడు. చౌదర్‌పల్లి తండాకు చెందిన రంజ్యా నాయక్ (50), తండ్రి కూర్మ నాయక్, ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తుండగా మంగళవారం మహమ్మదాబాద్ అటవీశాఖ కార్యాలయం సమీపంలో ఈ ప్రమాదం జరిగింది.వాహనం డివైడర్‌ను ఢీకొనడంతో రంజ్యా నాయక్ రోడ్డుపై పడిపోయి గాయాలపాలయ్యాడు. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే స్పందించి 108 అత్యవసర సేవలకు సమాచారం అందించారు. కొద్దిసేపటికే అక్కడికి చేరుకున్న 108 సిబ్బంది గాయపడిన వ్యక్తికి ప్రథమ చికిత్స అందించి, మెరుగైన వైద్యం కోసం మహబూబ్‌నగర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

# ఎమ్మెల్యే పదవికి కెసిఆర్ రాజీనామా చేయాలి.

**అగ్నిధార న్యూస్ సిద్దిపేట జిల్లా**

జగదేవపూర్ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిసిసి పిలుపుమేరకు సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు తుంకుంట అంక్ష రెడ్డి, గజ్వేల్ మాజీ శాసనసభ్యులు తుంకుంట నర్సారెడ్డి ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంపల్లి కరుణాకర్ ఆధ్వర్యంలో స్థానిక ఎల్లమ్మ టెంపుల్ నుండి గాంధీ స్టాచ్ మీదుగా అంబేద్కర్ విగ్రహం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంపల్లి కరుణాకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 1000 రోజులలో అభివృద్ధి బాటలో పేదల పక్షాన నిలబడి సంక్షేమ పథకాలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెయ్యి రోజులు చేసినటువంటివి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు రైతులకు రెండు లక్షల రుణమాఫీ

**రైతు భరోసాను కొనసాగిస్తూ**

మహిళ లకు ఉచిత బస్సు ప్రయాణం, పేద కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులు, పేద కుటుంబాలకు సన్న బియ్యం,అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు ఐదు లక్షల రూపాయల సహాయం అందిస్తుంది ప్రతి పేద కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, మహిళలకు వడ్డీరేని రుణాలు ఇస్తుంది ప్రజా ప్రభుత్వం, ఉచిత వైద్యం ఐదు లక్షల నుండి 10 లక్షలు పెంచిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం, ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సహకరించి పార్లమెంట్కు పంపిన ఘనత రేవంత్ రెడ్డి దని బీసీ రిజర్వేషన్ల కొరకే బిసి కులగన చేసిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం,



ఇలా ఎన్నో సంక్షేమ పథకాలకు పేద కుటుంబాలకు అందిస్తున్నటువంటి ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కానీ ఈ 1000 రోజులలో తెలంగాణ రాష్ట్రాన్ని గాని గజ్వేల్ నియోజకవర్గ ఎమ్మెల్యే గా కేసీఆర్ గారు ఏ ఒక్క రోజు కూడా గజ్వేల్ నియోజకవర్గాన్ని పట్టించుకో పోగా ఏ ఒక్కరోజు కూడా ప్రజల మధ్య లేరు ప్రజల కష్టసుఖాలు తెలుసుకుంటలేదు కానీ ఈ వెయ్యి రోజుల్లో ఆయన జీతభత్యాలు సెక్యూరిటీ ప్రభుత్వ వసతులతో 2 కోట్ల 24 లక్షల 40 వేల రూపాయలు తీసుకున్నాడు గతంలో ఆయన ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు సర్పంచులు ప్రతిరోజు ప్రజల్లో ఉండి పంచాయతీరాజ్ చట్టప్రకారంగా అభివృద్ధి చేస్తే వారికి బిల్లులు ఇవ్వక సర్పంచుల ఆత్మహత్యల కారణమైన కెసిఆర్ అలాగే ప్రాజెక్టుల పేరుతో వేల లక్షల కోట్ల రూపాయలు అవినీతికి పాల్పడి తెలంగాణను విద్వసం లో నెటి, వేల కోట్ల అప్పులు చేస్తే వాటికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అప్పులు తీర్చుకుంటా మిత్తిలు కట్టుతూ ప్రజా సంక్షేమ పాలనను వెయ్యి రోజుల నుండి కొనసాగిస్తుండు మా రేవంత్ రెడ్డి గతంలో దళిత సామాజిక వర్గానికి చెందిన తాటికొండ రాజయ్య గారి లాంటి మరి కొందరి పని బాగా లేదని సస్పెన్షన్ చేసినటువంటి నీవు నీ పని ఇప్పుడు బాలేదు నీ అంతలా నీవు రాజీనామా చేసి ప్రభుత్వ సొమ్ము 22,24,40,000 ను ప్రభుత్వానికి తిరిగి ఇచ్చేయాలి. నిన్ను సస్పెన్షన్ చేసే చట్టంలో లేదు గనక నీ ఆత్మ పరిశీలన చేసుకుని నీ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో పీర్లపల్లి సర్పంచ్ ఓం ప్రకాష్ ముదిరాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాగుల రాజు ముదిరాజ్ సీనియర్ నాయకులు గాల్ రెడ్డి దయాకర్ రెడ్డి కాంప్లెక్స్ నర్సింహారెడ్డి అమరరాము మరాటి వెంకటస్వామి మాజీ ఎంపిటిసి అయ్యుబ్ జంగని ఐలయ్య చిక్కుడు సుధాకర్ నర్రా వెంకటేష్ డాక్టర్ ఐలయ్య నర నారాయణ మరాటి బాలస్వామి మల్లేశం కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమానికి ఏర్పాట్లు

**అగ్ని ధార న్యూస్,( రామగుండం) :**



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతిని పురస్కరించుకుని బుధవారం నివాళులర్పించే కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ ఆదేశాల మేరకు ఎన్ఎస్‌యూఐ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మెంటం ఉదయ్‌రాజ్ ఆధ్వర్యంలో ఖని ప్రధాన చౌరస్తాలో ఉదయం 10 గంటలకు కార్యక్రమం జరుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ ముఖ్య అతిథిగా హాజరై వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పించనున్నారు. కాంగ్రెస్ కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు, మహిళా కాంగ్రెస్, మైనారిటీ సెల్, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని కాంగ్రెస్ రామగుండం కార్పొరేషన్ అధ్యక్షుడు బొంతల రాజేష్, పట్టణ అధ్యక్షుడు తిప్పారపు శ్రీనివాస్ కోరారు.

## బంగారు తెలంగాణ కాదు..

## బహుజన తెలంగాణ కావాలి

**ప్రజల జీవితాల్లో గుణాత్మక మార్పే లక్ష్యం: కల్వకుంట్ల కవిత**

**అగ్ని ధార న్యూస్ ,(నిజామాబాద్):**




తెలంగాణ ప్రజల జీవితాల్లో గుణాత్మక మార్పు తీసుకురావాలనే సంకల్పంతోనే కొత్త రాజకీయ శక్తిని నిర్మిస్తున్నట్లు టీఆర్ఎస్ అధినేత్రి కల్వకుంట్ల కవిత అన్నారు. నిజామాబాద్ ఓల్డ్ కలెక్టరేట్ గ్రౌండ్‌లో తెలంగాణ రక్షణ సేన ఆధ్వర్యంలో నిర్వహించిన 'పాంచజన్య సంకల్ప సభ'లో ఆమె మాట్లాడారు. ప్రజల కోసం పోరాడేందుకు పదవులు అవసరం లేదని, ప్రజలే తనకు ధైర్యమని పేర్కొన్నారు. తెలంగాణ సాధన కోసం 1,600 మంది ప్రాణత్యాగం చేశారని, రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రజల బతుకుల్లో ఆశించిన స్థాయిలో మార్పు వచ్చిందా అని ప్రశ్నించారు. బంగారు తెలంగాణ కాదని, బహుజన తెలంగాణే తమ లక్ష్యమన్నారు. పేదలు, మధ్యతరగతి ప్రజలకు ఉచిత విద్య, వైద్యం అందించడంతో పాటు అర్హులైన భూమిలేని పేదలకు ఎకరం భూమి అందించేలా 'భూలక్ష్మి' వంటి కార్యక్రమాలను చేపడతామని తెలిపారు. యువత పరిశ్రమలు స్థాపించుకునేందుకు రుణాలు అందిస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేయడంలో విఫలమైందని కవిత విమర్శించారు. ప్రతిపక్షంగా ఉన్న బీఆర్ఎస్ ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించడం లేదని ఆరోపించారు. మరోవైపు కాంగ్రెస్‌పై పోరాటం చేస్తూనే టీఆర్ఎస్‌ను బలోపేతం చేస్తామని చెప్పారు. రానున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో అన్ని స్థానాల్లో పోటీ చేస్తామని, నిజామాబాద్ జిల్లాలోని ఐదు అసెంబ్లీ స్థానాలను గెలుచుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ఐదు ప్రధాన అంశాలతో ముందుకు సాగుతున్నామని, శ్రీకృష్ణుడి పాంచజన్య శంఖం స్ఫూర్తితో తమ సంకల్పాన్ని కొనసాగిస్తామని తెలిపారు. సామాజిక న్యాయం కోసం అన్ని వర్గాలకు సమాన అవకాశాలు కల్పించేందుకు పోరాడుతామని, మైనార్టీల హక్కుల కోసం గొంతుకగా నిలుస్తామని కవిత పేర్కొన్నారు.

## రైతుల వ్యవసాయ అవసరాలకు సహకార సంఘం ద్వారా రుణాలు

**రూ.31.80లక్షల విలువ గల చెక్కులు అందించిన సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్**

**అగ్నిధార న్యూస్ మంథని :**



రైతుల వ్యవసాయ అవసరాల కోసం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా రైతులకు కర్షక మిత్ర రుణాలు మంజూరు చేసినట్లు మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక సంఘ కార్యాలయంలో రుణాలు మంజూరైన రైతులకు సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ సంఘ కార్యదర్శి బొద్దుల సమ్మయ్య తో కలిసి రుణ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ రైతులకు వ్యవసాయ పనులకు అవసరమైన ఆర్థిక సహకారం అందించడమే సహకార సంఘం ప్రధాన లక్ష్యమని తెలిపారు. రైతులు ఈ రుణాలను సద్వినియోగం చేసుకొని వ్యవసాయ రంగంలో అభివృద్ధి సాధించాలని ఆయన సూచించారు. రైతుల సంక్షేమం కోసం సహకార సంఘం ద్వారా మరిన్ని రుణ సదుపాయాలు అందించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పర్షవేన సంతోష్ కు రూ. 7.80లక్షలు, మీసాల రవి, పర్షవేన బాలరాజు, నాగుల జగన్, అనవేన రాజేశ్వరి కి రూ. 6లక్షల చొప్పున మంజూరు కాగా, చెక్కులు అందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో సహకార సంఘం పాలకవర్గ సభ్యులు, సిబ్బంది, రైతులు రుణ లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు లాభాలు.




**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్**

ప్రతి విద్యార్థికి ప్రభుత్వ పాఠశాలల్లోనే లాభం చేకూరుతుందని నాగారం సర్పంచ్ పోనాగంటి కుమార్ అన్నారు. ఎం పి యు పి ఎస్ స్కూల్ లో సర్పంచ్ పొనగంటి కుమార్ అధ్వర్యంలో షూస్ పంపిణీ చేయడం జరిగింది . ప్రతి విద్యార్థి శ్రద్ధతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే ప్రభుత్వం అన్ని సకల సౌకర్యాలు కల్పిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వోడ్నాల శ్రీనివాస్ వార్డు సభ్యులు మరియు స్కూల్ హెడ్ మాస్టర్ మల్లేష్ మరియు ఉపాధ్యాయులు, పాల్గొన్నారు

## గోదావరిఖనిలో పోలీసుల ఆకస్మిక తనిఖీలు



**అగ్ని ధార న్యూస్,( రామగుండం) :**

మాదక ద్రవ్యాల నిర్మూలన, నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా గోదావరిఖని 1 టౌన్ పోలీసులు మంగళవారం గాంధీచౌక్‌లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనరెడ్డి, అఫ్జాలోద్దీన్ ఆధ్వర్యంలో నార్కోటిక్ డాగ్ స్క్వాడ్‌తో కలిసి దుకాణాలు, పాన్‌షాపులు, టీ స్టాళ్లు, నూతన నిర్మాణ ప్రాంతాలు, యువత గుమిగూడే ప్రదేశాలు, అనుమానాస్పద ప్రాంతాల్లో తనిఖీలు చేపట్టారు. గంజాయి, డ్రగ్స్ తదితర మత్తు పదార్థాల రవాణా, విక్రయం, నిల్వ, వినియోగానికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఇన్‌స్పెక్టర్ హెచ్చరించారు. యువత మత్తు పదార్థాల బారిన పడకుండా నిరంతరం తనిఖీలతోపాటు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తనిఖీల్లో పోలీసు సిబ్బంది, నార్కోటిక్ డాగ్ స్క్వాడ్ సిబ్బంది పాల్గొన్నారు.

## బహిరంగ మద్యం సేవిస్తే చర్యలు

**అగ్నిధార న్యూస్,(రామగుండం) :**



బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడంపై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలను సెప్టెంబర్ 1 నుంచి అక్టోబర్ 1 వరకు కొనసాగిస్తున్నట్లు రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. మంచిర్యాల, పెద్దపల్లి జోన్‌ల పరిధిలో వీధులు, రహదారులపై మద్యం సేవించి అసాంఘికంగా ప్రవర్తిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనుమతి లేకుండా డ్రోన్లు వినియోగించడం, అధిక శబ్దంతో డీజేలు ఏర్పాటు చేయడంపైనా నిషేధం కొనసాగుతుందని తెలిపారు. కార్యక్రమాల్లో మైక్‌సెట్ వినియోగించాలంటే సంబంధిత డివిజన్ ఏసీపీ అనుమతి తప్పనిసరని స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై బీఎన్ఎస్ సెక్షన్ 223, హైదరాబాద్ సిటీ పోలీస్ యాక్ట్, 1348 ఫసలీ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. అదేవిధంగా సెప్టెంబర్ 1 ఉదయం 6 గంటల నుంచి అక్టోబర్ 1 ఉదయం 6 గంటల వరకు ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు, సభలు, సమావేశాలకు ముందస్తు పోలీస్ అనుమతి తప్పనిసరని కమిషనర్ తెలిపారు. బంద్‌ల పేరుతో సంస్థలు, కార్యాలయాలను బలవంతంగా మూసివేయించడం, బెదిరింపులకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు.

## సంస్కృతి, సంప్రదాయాలు, చారిత్రక కట్టడాలను పరిరక్షించాలి



**అగ్నిధార న్యూస్మహమ్మదాబాద్**

మన పూర్వీకులు అందించిన కళలు, సంస్కృతి, సంప్రదాయాలు, చారిత్రక కట్టడాలను పరిరక్షించి భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పలువురు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో భారతీయ కళలు, సంస్కృతి, వారసత్వ పరిరక్షణ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు వారసత్వ సంపదపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దేశంలోని ప్రాచీన కళలు, సంస్కృతీ సంప్రదాయాలు, చారిత్రక కట్టడాలు, పురాతన ప్రదేశాల విశిష్టతను విద్యార్థులకు వివరించారు. మన పూర్వీకుల జీవన విధానం, ఆచారాలు, సంప్రదాయాలు, భాష, కళలు మన సంస్కృతికి ప్రతీకలని తెలిపారు. వాటిని నిర్లక్ష్యం చేయకుండా కాపాడుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు. మండల విద్యాధికారి యం. రాజు నాయక్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యాభ్యాసంతో పాటు తమ ప్రాంతం, రాష్ట్రం, దేశ చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాలను తెలుసుకోవాలని సూచించారు. పూర్వీకుల నుంచి వారసత్వంగా వచ్చిన విలువైన సంపదను కాపాడటం ప్రతి పౌరుడి బాధ్యత అన్నారు. ముఖ్యంగా యువతలో వారసత్వ పరిరక్షణపై అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ సందర్భంగా భారతీయ కళలు, సంస్కృతి, వారసత్వ పరిరక్షణ సంస్థ మహబూబ్‌నగర్ విభాగం ప్రతినిధులు రమేష్ చందర్, యతిరాజ్ చారిఈ మాట్లాడుతూ చారిత్రక కట్టడాలు, ప్రాచీన కళలు, సంప్రదాయాలు గత చరిత్రకు సజీవ సాక్ష్యాలని పేర్కొన్నారు. వాటి ప్రాధాన్యతను తెలుసుకుని సంరక్షించేందుకు విద్యార్థులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో విద్యార్థులు ఆసక్తిగా పాల్గొని వారసత్వ సంపదకు సంబంధించిన పలు విషయాలను తెలుసుకున్నారు. కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాల పట్ల ఆసక్తితో పాటు వాటిని పరిరక్షించాలనే బాధ్యతను పెంపొందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఓటరుకు హక్కు కల్పించడమే ఎస్ఐఆర్ లక్ష్యం



**ఎంపీడీవో నరేందర్ రెడ్డి**

**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్ :**

మండలంలోని నంచర్ల గ్రామంలో ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా నోటీసులు అందుకున్న ఓటర్ల నుంచి ఆధార పత్రాలను అధికారులు పరిశీలించారు. ఎంపీడీవో నరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ప్రక్రియలో నోటీసులు అందుకున్న ఓటర్లు తమకు సంబంధించిన గుర్తింపు, చిరునామా తదితర ధ్రువపత్రాలను అధికారులకు అందజేశారు. వాటిని పరిశీలించిన అనంతరం అర్హత కలిగిన ఓటర్ల వివరాలను సక్రమంగా నమోదు చేసేందుకు చర్యలు చేపట్టారు. ఓటర్ల జాబితాలో అర్హులైన ప్రతి ఒక్కరి పేరు కొనసాగించేలా, వివరాల్లో ఎలాంటి తప్పులు లేకుండా పత్రాలను జాగ్రత్తగా పరిశీలిస్తున్నట్లు అధికారులు తెలిపారు. నోటీసులు అందుకున్న ఓటర్లు తమకు సంబంధించిన ఆధారాలను అందజేసి ప్రక్రియకు సహకరించారు. ఈ సందర్భంగా ఓటర్ల సందేహాలను సిబ్బంది నివృత్తి చేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎస్.గాయత్రీదేవి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కేఎం. నారాయణ, డిటి భార్గవ్ సాగర, బీఎల్ఓలు భార్గవి, మౌనిక, మణెమ్మ, గ్రామ కార్యదర్శి శ్యామ్ ఉప సర్పంచ్ సుమిత్ర లక్ష్మణ్,వార్డ్ నెంబర్ చిన్నారెడ్డి, బిఆర్ఎస్ మాజీ ప్రెసిడెంట్ బిక్షపతి, సాయి రెడ్డి, తిరుమల్ రెడ్డి, బి రాజు, డి వెంకటేష్, జి లక్ష్మీకాంత్ రెడ్డి, వి లక్ష్మి కాంత్ రెడ్డి, బాల్ రెడ్డి, జె నవీన్ కుమార్, మధు,పి రవి, ఎస్ నారాయణ,పాటు నోటీసులు అందుకున్న ఓటర్లు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ అక్రమ అరెస్ట్ కు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన



**అగ్నిధార న్యూస్ సిద్దిపేట జిల్లా**

కేంద్రంలో వేదిక డీసీసీ సిద్దిపేట కార్యాలయం నిర్వాహకులు జిల్లా డీసీసీ కమిటీ, సిద్దిపేట నిరసనకు ప్రధాన కారణాలు డిమాండ్లు అక్రమ ఎఫ్ఐఆర్ రద్దు చేయాలనీ ఉత్తరాఖండ్‌లో లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పై దురుద్దేశపూర్వకంగా నమోదు చేసిన అక్రమ ఎఫ్ఐఆర్‌ను నిరసించడం. కఠిన చర్యల డిమాండ్: దళిత వ్యతిరేక భావజాలంతో కులతత్వ శు ద్ధీకరణ ఆచారం జరిపిన బీజేపీ కార్యకర్తలపై తక్షణమే ఎఫ్ఐఆర్ నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయడం. ముఖ్య నాయకులు ?సిద్దిపేట జిల్లా గ్రంథాలయ చైర్మన్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ మహేందర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఇమ్మడి శివ లక్ష్మి జహంగీర్ ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర నిధులు ఖర్చు చేయలేని స్థితిలో ఎంపీలు

**హైదరాబాద్ :** ప్రజలు ఓటు వేసి గెలిపించారు. బ్రహ్మాండమైన మెజారిటీ అందించారు. మా కోసం పని చేయండి అని విన్నవించారు. కానీ గెలిచిన ప్రజాప్రతినిధులు ఏం చేస్తున్నారు.. ప్రజలు పరోక్షంగా చెప్పిన మాటలను పక్కనపెట్టి.. తమకు కావలసిన పనులు చేసుకుంటున్నారు. తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 23 మంది పార్లమెంట్, రాజ్యసభ ఎంపీలు ఉన్నారు.

